అర్జున విషాద యోగము
4th class.

14 వ శ్లోకము :-

తతః శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ ।
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥

(మాధవః) = శ్రీకృష్ణుడు
మా = లక్ష్మీ దేవి   ధవః = పతి
లక్ష్మీ పతి అంటే శ్రీకృష్ణుడు మహావిష్ణువు యొక్క అవతారము
పాండవః = పాండు మహారాజు యొక్క కుమారుడు అర్జునుడు
→ పాండవులు 5 గురు అయినా వాళ్లలో ప్రధానమైన వాడు అర్జునుడు నా స్వరూపమే అంటాడు. పార్థః = అంటే అర్జునుడు
→ ఈ Combination ki Speciality ఉంది, భాగవతం లో 2వ స్కంధంలో శ్రీ మహా విష్ణువు యొక్క అవతారాలు వర్ణించారు అందులో అవతారం అంటే ఒక స్వరూపంగా - General thing - నలుగురిగా అవతరిస్తాడు - అదికూడా సంభవమే. ఇంకో అవతారం నర-నారాయణ అవతారం. It's a single Avatara విష్ణువు నరుడు - నారాయణుడు ఒకేరూపంగా అవతరిస్తాడు. చాలా Beautiful concept & highly symbolic. ఒక వ్యక్తి ఈశ్వరుని పూజిస్తే పూజింపబడేది ఎవరు - ఈశ్వరుడు. పూజించేవాడు ఎవరు పూజించేవాడి యొక్క యదార్థ తత్త్వమేమిటి?
→ దేహము = పంచభూతాలు = ఈశ్వరుని నుంచే ఆవిర్భవించాయి
→ ప్రాణము, ప్రాణ = ప్రాణము వాయువు = వాయువు ఈశ్వరుడే
→ చైతన్యము అనుకున్నట్లయితే = జగత్తులో ఎక్కడ చైతన్యము కనబడినా అది ఈశ్వరుని యొక్క అభివ్యక్తియే

Eg:- fan is Expression of electricity (Expression)
ఉపాధి బట్టి అభివ్యక్తి మారుతుంది కాని ఉపయోగపడేది ఒకటే జగత్తులో సకల ప్రాణి దేహములు ఉపాధులు ఉపయోగిస్తున్న చైతన్యము ఒక్కటే.
→ ఈ vision ఉపనిషత్తుల యొక్క దృష్టి. దీనిని symbolic ga భాగవతం లో నర-నారాయణుల రూపంలో వర్ణించారు.
→ స్వప్నంలో పూజ చేస్తే దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు మనసునుండి, మనము ఎక్కడ నుండి వచ్చాము మనసునుండే ఒకే అంత చైతన్యము నుండు దేవుడు, భక్తుడు స్వప్నంలో దర్శనమిస్తున్నది

Assignment   Priority

FEBRUARY 2019

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
[illegible]	26	27	28	•	•	•

"14- తరువాత తెల్లని గుర్రములు పూన్చిన గొప్ప రథమునందు ఉన్న శ్రీకృష్ణుడూ, అర్జునుడు ఇద్దరు కూడా దివ్యములైన (ప్రకాశించే) శంఖములను పూరించిరి

→ ఈ జగత్తు ప్రకటనమైన సందర్భంలో ఈశ్వరుడే నరుని రూపంగా నారాయణుని రూపంగా ప్రకటనమైనాడు. అనే ఒక సత్యాన్ని ఆ అవతారాలలో బోధిస్తారు

→ ఎక్కడైతే నరుడూ, నారాయణుడు యొక్క ఏకత్వం ఉంటుందో అది పూర్ణము
It is a dipole, Two are relative

→ ఈ రథము ఉన్నదే యుద్ధ రంగమున దీని విశేషము ఏమంటే దీనిలో నరుడు, నారాయణుడు సమావేశమై ఉన్నారు. దేహము అనే రథములో ఇద్దరూ ఉన్నారు. (జీవిత సంగ్రామంలో)

* → రథ దృష్టాంతం (Chariot Metaphor) :

→ మనం ఒక సాధకునిగా, పరిచ్ఛిన్నమైన వ్యక్తిగా ఉన్నాము. ఈ పరిచ్ఛిన్నమైన వ్యక్తికి ఆశ్రయము ఏది? ఎక్కడ ఉన్నాడు ఈ దేహము నందు ప్రకటమవుతున్నాడు. మనము ఆరాధించే పరమేశ్వరుడు ఎక్కడ ఉన్నాడు. ఇక్కడే ఉన్నాడు. (హృదయంలో)

→ జీవితంలో సాంసారిక విషయముల వెంట పరుగులెత్తే వ్యక్తి ఉన్నాడు కానీ మన జీవితంలో శ్రద్ధ వహించాల్సింది ఏంటంటే నేనుతో పాటు ఈశ్వరుడు కూడా ఉండాలి. ఈశ్వరుని జీవితంలోకి ఎంత అర్థంగా ప్రవేశపెడితే జీవితం అంత సరళంగా, సాఫీగా సాగుతుంది. ఎక్కడ మనము ప్రవేశపెట్టలేకపోతామో ఆ విషయంలో భయము, దుఃఖము మిగులుతాయి శోక, మోహాలు మిగులుతాయి.

→ For Eg. మనకి ఒక ఘటన జరిగిందంటే, ఈ ఘటన ఈశ్వరుని యొక్క అనుగ్రహము వల్లనే జరిగింది. తాత్కాలికంగా నాకు నచ్చుబాటు అవటంలేదు దానియందు ద్వేషభావము ఉన్నది (I do not like it). But still ఇది జరిగింది అంటే ఈశ్వరుని అనుగ్రహం వల్లనే జరిగింది, కావున దీనిని నేను ప్రసాద బుద్ధితో స్వీకరించి నేను Accept చేస్తాను, Endure చేస్తాను ఈ మనం అంటే ఇప్పుడు ఇంక దుఃఖానికి అవకాశం లేదు.

→ ఈ సహనం (Endurance) ఏం చేస్తుందంటే ఈశ్వర భావంతో Endure చేయాలి. ఈశ్వరుడు లేకుండా కూడా Endure చేయవచ్చు అది పద్ధతి, But దాని గురించి కాదు. దాన్ని కర్మయోగము అని అనరు.

→ ఈశ్వర భావంతో ఈ పరిస్థితి మనకి ఈశ్వరుడే ఇచ్చాడు, ఇప్పుడు దుఃఖము, నేను కోరిన దానికి opposit గా ఉంది. అప్పుడు దుఃఖము, జీవ భావంని దానియందు ప్రవేశపెడితే అది దుఃఖము.

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

Priority Assignment

• → ఈ రథ దృష్టాంతంలో ఇంకా చాలా ఉన్నాయి మనం నారాయణుణ్ణి 96
సారథి స్థానం లో కూర్చో బెట్టాలి. నారాయణుణ్ణి కూర్చోపెట్టకపోతే
కాముడు కూర్చుంటాడు. రాముణ్ణి కూర్చోపెట్టకపోతే కాముడు కూర్చుంటాడు
కాముడు అంటే → కామన, కోరిక అని అర్థం.
→ కాముడు కూర్చుంటాడు అంటే శల్యుడు కూర్చుంటాడు అని అర్థం.
శల్యం - ముల్లు దిగ ఉంటుంది, అది కదిలినప్పుడల్లా మంట పుడుతుంది
→ మన హృదయంలో శల్యాలు కూడ ఉంటాయి. కామనలు - ఆ కామన
తీరకపోతే అవి శల్యాలు క్రింద మిగిలి ఉంటాయి.
Eg: Desires - Singapore flight
→ కాబట్టి జీవితంలో శల్య సారథ్యం ఉండకూడదు. కామ సారథి:
కోప సారథి: అంటారు. అది ఉండకూడదు.. జీవితం లో పార్థసారథి
గానే ఉండాలి అదెలా అంటే గీత చదువుకోవాలి అని అర్థం.

→ జీవితాన్ని రాముని బోధన, రాముని మార్గదర్శనానికి అనుగుణంగా
నడుపుకోవాలి కాని, కాముని దారిలో నడపకూడదు. శల్య సారథ్యం లో
కర్ణుడు సర్వ సమర్థుడు అయి కూడా ఓడిపోతాడు
Eg:- వృద్ధాశ్రమం - కామనలు పెంచుకొని ఓడిపోతారు.
→ పిల్లల్ని చూడాలనిపిస్తుంది - This is కామ సారథి. - పిల్లల్ని
చూడాలనిపించటం ఏమిటి? పిల్లలకి మనల్ని చూడాలి అనిపించాలి
ఇంతవరకు ఇంత కాలం పిల్లల్ని చూడటమేనా, పిల్లల్ని 10-15-25 ఏళ్ళు
చూశాం కదా ఇంకా వాళ్ళని మనం చూడటం ఏమిటి? వాళ్ళు మనల్ని
చూసి నమస్కారం చేసి ఆశీర్వచనం తీసుకుంటారు. మనం
దేవుణ్ణికేసి చూడాలి..
→ 16-25-30 సంవత్సరాల తో full stop పెట్టేయాలి. వాళ్ళు మనని చూడాలి
భగవద్గీత పుస్తకం తీసుకొని సత్సంగం చేసుకోవాలి అప్పుడు
→ రాముణ్ణి, మాధవుణ్ణి జీవిత రథంలో కూర్చోబెడితే అన్ని సమస్యలు పరిష్కారం
జీవితంలో " తీసుకురావటంలో అలసిపోయి, చేతకాకపోతే అంత
దుర్భరమైనది ఇంకొకటి లేదు. కాబట్టి ఈ జీవిత రథంలో
"మాధవః పాండవశ్చైవ" - రెండూ ఉండాలి

→ "తరువాత శ్వేతైర్హయైర్యుక్తే" - తెల్లని గుర్రములు పూన్చిన
రథము అన్నారు.

10 Sunday

Priority | Assignment

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

→ కాని జీవ భావము ని పక్కన పెట్టి. ఈశ్వరుడే కర్మ ఫలదాత.
ఆ ఈశ్వరుని యొక్క scheme లో ఇది నాకు సంప్రాప్తించినది
కాబట్టి. దీనిలో కూడా ఏదో మంచి ఉంటుంది. తాత్కాలికంగా ఇది
నాకు మంచి అనిపించకపోయినా మంచి ఉండే ఉంటుంది కాబట్టి
నేను ఇది Accept చేస్తా - ప్రసాద బుద్ధి.

→ మనసుని ప్రసాద బుద్ధి తో నిర్మాణం చేసి పెట్టుకోవాలి

→ సుఖ:, దు:ఖముల యొక్క psychology మనం గమనిస్తే
ఘటన తనంతట తానుగా సుఖము కాదు, దు:ఖము కాదు. ఘటన,
దానికి నేను ఇంద్రియముల తో అనుభవము లోకి తెచ్చుకోవాలి. ఇంద్రియా-
-నుభవం లో అది విషయం కావాలి తరువాత మనస్సు తో ఆ
ఘటనకి నేను అంచనా వేసి నా జీవ భావం ని దానిలో ప్రవేశపెట్టి
- → ఇది చాల బాగా, నేను కోరుకున్నట్లు జరిగింది అని అంటే అప్పుడు అది సుఖము
- → నేను కోరుకున్న దానికి విరోధంగా జరిగితే అప్పుడు దు:ఖము

→ ఒక మనిషి చనిపోతే ఒకరికి అది దు:ఖము, మరి ఒకరికి అది
సుఖము ఉదా:- స్మశానము, శవయాత్ర.

→ The Incident Itself is neighter pleasure nor pain.
Acceptence is the criteria. స్వీకార్యము అని అంటే సుఖము
కాదు అంటే దు:ఖము

*→ Accept చేస్తే సుఖానికి, దు:ఖానికి మధ్య ఉన్న Barrier
* పోతుంది. Accept చేయలేనిది దు:ఖము, చేయగలిగితే సుఖము
ఇప్పుడు మనము రెండింటినీ Accept చేయటం మొదలుపెడితే ఆ
తేడా తొలగిపోతుంది. అప్పుడు మనము సుఖ. దు:ఖములకు
అతీతమైన శాంత స్థితిలో మిగిలిపోతాం.

→ ఈ రథంలోకి ఈశ్వరుని ప్రవేశపెట్టి క్రమక్రమంగా ఈశ్వరుని
స్థాయి పెరగాలి, మహాత్ములు అంటే ఎవరంటే జీవుడు సున్నా
ఉంటాడు, ఇంచుమించు ఉండడు, ఈశ్వర భావనే ఉంటుంది
Complete శరణాగతితో ఉంటారు.

Assignment

Priority

→ ఇది నర నారాయణు, అవతారం.

→ సర్పాలు తెల్లగా, నల్లగా ఉంటాయి - అరణ్య సర్పాలు - నల్లసర్పాలు -
కొంత మందికి ఇష్టం. కాని ఇక్కడ తెల్లటి సర్పాలు -
→ ఈ సర్పములలో చాలా symbolism
అతని పాండవ:- తెల్లవాడు - తెల్లదనము. జ్ఞానానికి చిహ్నం
పాండు మహారాజు - ఆయన జ్ఞానానికి ఎక్కువ importance ఇచ్చేవాడు
ఆయన తపస్సు అదీ చేసుకొని, తపస్సుగానే మరణించాడు గాని చక్రవర్తిగా
మరణించలేదు. అతని సంతానం పిల్లలు అవటం - ఆ పాండు అనే శబ్దం
జ్ఞానానికి గోచరిస్తుంది. కాబట్టి మనం జీవితంలో పాండవులుగా ఉండాలి
→ జ్ఞానానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
→ తరువాత గుర్రములు ఆ రథం. ఇది పెద్ద Metaphor
"ఆత్మానం రథినం విద్ధి" You are the master of the chariot
you are the master not ఈశ్వర. ఎందుకంటే మీరు ఉండవలసిన
స్థానంలో ఈశ్వరుని స్థానంలో కామమును కూర్చోపెడితే, ఈశ్వరుడు protest
చేయలేడు. అదేమిటయ్యా ? నువ్వు నన్ను కూర్చోపెట్టినా అక్కడ, నేను నీ జీవితాన్ని
నడిపిస్తే నీకు చాలా క్షేమం. ఈ కామాన్ని కూర్చోపెట్టావేంటి అని Protest చేయడు
* → ఈ దేహంలో ఆ పరమ పురుషుడు, మహేశ్వరుడు ఉన్నాడు. ఉండి ఉప-
ద్రష్ట అనే దగ్గర ఉండి చూస్తున్నాడు - ఇతను ఏం చేస్తున్నాడు? అవసరమైతే
yes అని అంటాడు. కానీ దేనికీ No చెప్పడు. నీతోనాకు సంబంధం లేదు
నేను కామనల వెంట పడతాను - OK. He is not going to protest. ఉపాసంటే?
అనుమతే, నేను ధర్మాన్ని పాటిస్తాను: శుభం. అధర్మాన్ని చేస్తాను. అస్తు. you will
→ కాబట్టి. ఈశ్వరుడు వచ్చి మనల్ని ఇటు వెళ్ళు, అటు వెళ్ళు అని He is
not going to suggest. సూర్యుడు లాంటివాడు ఈశ్వరుడు. ఏలా suggest
చేస్తే ఆయనకు రాగ ద్వేషాలు మార్చుకుంటాయి. It doesn't work like that
సూర్యుడు వచ్చి, తలుపులు తీసుకొని ప్రకాశిస్తాను అని చెప్పడు. మనం తలుపులు
తీస్తే ప్రకాశిస్తాడు. So హృదయంలో ఈశ్వరుడు మనం ఎలా Accomidate
చేస్తే అలా Accomidate అవుతాడు - మనం ఎక్కువ స్థానం ఇస్తే ఎక్కువ
ప్రభావం చూపుతాడు, తక్కువ స్థానం ఇస్తే తక్కువ ప్రభావం చూపుతాడు
ఏ స్థానం ఇవ్వకపోయినా ఆయనకేం అభ్యంతరం లేదు
→ ఇక్కడ Metaphor ఏంటంటే "ఆత్మానం రథినం విద్ధి" you are
master of this chariot ఈశ్వరుడు Master కాదు
You decide, నీ choice will "ఇచ్చిన శక్తి" ఈశ్వరునికి surrender
చేసేస్తాను అని decide చేసినా, still it is your decision
అన్ని సందర్భాలలో you are the master of this chariot

Assignment Priority

FEBRUARY 201

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	•	•	•

• "ఆత్మానం రథినం విద్ధి, శరీరం రథమేవతు", శరీరమే రథము. ఇక్కడ,
"ఇంద్రియాణి హయానాహుః మనః ప్రగ్రహమేవచ" గుర్రములు ఇంద్రియములు
కళ్లెము మనసు. కాబట్టి ఈ రథానికి గుర్రములు ఇంద్రియములు
ఇక్కడ హయః అంటే జ్ఞానేంద్రియములు 5 గుర్రములు, కళ్ళు, ముక్కు,
చెవి, నాలుక, చర్మము - వాటిని గుర్రములు అని ఎందుకు అన్నారంటే
ఈ శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు అనే మార్గములలో అవి పయనిస్తాయి
ఉదా: ఇప్పుడు ముక్కు గుర్రము అది గంధము అనే దారిలో ప్రయాణిస్తుంది

→ ఇప్పుడు గుర్రములు తెల్లగా ఉండటంలో అర్థం ఏమిటి. కాబట్టి ఇప్పుడు గుర్రములు నల్లగా ఉన్నయనుకోండి మీరు ఇంద్రియములలో అధర్మమును ఆచరిస్తున్నారు అని అర్థం. తెల్లగా ఉన్నాయి అంటే, ఇంద్రియ వ్యాపారములు అన్నీ జ్ఞాన పూర్ణములై, పవిత్రములై తెల్లగా ఉన్నవి. మీరు నాలుకతో రుచిని ఆస్వాదం చెయ్యాల్సి కాని ఆ ఆహారం మితంగా ఉండాలి, హితంగా ఉండాలి, ఋతంగా ఉండాలి. మితం - తగిన పరిమాణం, హితం - ఆరోగ్యానికి మంచిని కలిగించాలి, పుష్టిని కలిగించాలి, సాత్వికమైన ఆహారం అయి ఉండాలి. ఋతం - ధర్మబద్ధంగా సంపాదించింది అయి ఉండాలి ఎవరికో అన్యాయం కలిగించి ఆ ధనంతో మనం భోగాలు అనుభవించటం అనేది ఎప్పటికీ ఉండకూడదు.

→ కాబట్టి మిత, హిత, ఋత భుక్ అయిన ఆహారాన్ని భుజిస్తే నాలుక అనే గుర్రము తెల్లగా ఉంది అని అర్థము.

→ చెవితో వినే శబ్దములు - ఉదా. మనసుకి ప్రసన్నతని కలిగించే music, ప్రసన్నతని, విజ్ఞానమును కలుగచేసే శబ్దములు, మాటలు విన్నట్లయితే చెవి అనే ఇంద్రియము, గుర్రము తెల్లగా ఉన్నది

→ అలా కాకుండా వట్టిమాటలు వింటూ ఉంటే మీరు చాటుగా విన్నారనుకోండి ఆ గుర్రం నల్లగా ఉందని అర్థం, (or) Gossip. ఎదుటివాళ్ళకి వ్యతిరేకంగా చేసే ఆ ఇంద్రియ వ్యాపారము అయోగ్యము గా ఉన్నది. అలా మిగతావన్నీ అంతే.

→ అలా "ఇంద్రియ వ్యాపారములు అన్నీ ధర్మబద్ధము గా ఉండాలి," Bottom line చాలదు. అంతటితో చాలదు. ఇంద్రియ వ్యాపారములన్నీ హృదయంలో సత్వగుణాన్ని సంపాదించేటట్లు ఉండాలి. సత్వగుణం color - white రజోగుణం color - Red. తమోగుణానికి color - Black. కాబట్టి హృదయంలో సత్వగుణాన్ని నింపుకునేలా ఉండాలి మీరు చేసే ఉపాసన అయినా, కర్మ అయినా, ఆలోచన అయినా, pravachanam విన్నా ఏం చేసినా, మాట్లాడినా, ఏం చేసినా, లౌకిక కర్మ కాని వైదిక కర్మం కాని ఏ కర్మం చేసినా, finalga దాని ప్రభావం హృదయంలో సత్వగుణం సంపాదించేటట్లు ఉండాలి. అప్పుడు ఈ ఇంద్రియ వ్యాపారములన్నీ తెల్లని గుర్రములతో పోల్చటానికి యోగ్యములవుతాయి.

→ అలా కాకుండా మీరు చేసే వ్యాపారాలు రజోగుణముతో, తమోగుణముతో
పెంపొందించేవిధముగా ఉన్నాయనుకోండి, అవన్నీ, ఎప్పటికీ గానీ నష్టాలుగానే
చూడబడతాయి.

→ Incidental Discussion — ఎన్నో విషయాలు —
పూజ్య స్వామిజీ — నాలుగే ఉండాలి, 5 కాదు. ఎందుకంటే, రసనము,
చర్మము కలిపి ఒక ఇంద్రియము. నాలుక దగ్గర రుచితో స్పర్శ తెలుస్తుంది
Eg:- Ice cream, coffee చల్లని, వేడి, రుచి. We can never seperate
స్పర్శ, రసన —

→ "మహాత్మే స్యందనేస్థితే!" అది చాలా గొప్ప రథము. ఎందుకు అన్న
"మాధవ: పాండవస్యైవ" — మాధవుడు, పాండవుడు.
"యత్ర యోగేశ్వర: కృష్ణ: యత్ర పార్థో ధనుర్ధర:". యత్ర యోగేశ్వర: కృష్ణ:
అంటే మన జీవితంలో జ్ఞానము ఉన్నది అని అర్థము. ఎందుకంటే
శ్రీకృష్ణుడు జగద్గురువు కదా, యోగేశ్వరుడు అయిన కృష్ణుడు ఉన్నాడు
అంటే జ్ఞానము ఉన్నది అని అర్థము. యత్ర పార్థో ధనుర్ధర: అంటే
కర్మయోగము ఉన్నది. సం జ్ఞాన యోగము కర్మ యోగము. ఈ రెండు
గనక జీవితంలో ఉంటే, అంటే మనం చేసే ప్రతీ పని కూడా
ఆత్మ జ్ఞానికి సహాయం చేసేదిగ ఉంటుంది. మనకుండే జ్ఞానము మనం చేసే కర్మలను
ప్రభావితం చేస్తూ ఉంటుంది. జ్ఞానము కర్మలకు పుష్టిని చేకూరుస్తుంది. కర్మలు
జ్ఞానానికి పోషకాలుగా ఉంటాయి. Complementary అంటారు. అన్నీ లేవు.
జీవితంలో జ్ఞానము కర్మ, రెండూ ఉండాలి. జ్ఞానము ఉంటుంది కానీ మేము
ఆ కర్మ చేయము, మాకేమో కుదరదు అలాగ, ఆమాత్రం మాకు తెలుసు
కానీ చేయడానికి సందర్భం లేదు, అంటే, జ్ఞానం ఉంది కానీ కర్మల్లో దానికి
సమావేశం కాలేదు. కర్మలు చేస్తాము. ఎటువంటి కర్మలు అంటే ~~అజ్ఞానాని~~
జ్ఞానానికి తోడ్పడే కర్మలని కాకుండా, అజ్ఞానానికి పెంచి పోషించే కర్మలను
చేస్తాము. "కామ్య కర్మలు, నిషిద్ధ కర్మలు" — ఈ రెండు కర్మలు అజ్ఞానాన్ని
పెంచి పోషిస్తాయి. చేయకూడని కర్మలు చేయటం, తరువాత కేవలం
కోరికల చేత ప్రేరితులై, రాగ ద్వేషముల చేత ప్రేరితులై పనులన్నీ చేయటం
కర్మలని చేయటం ఈ పరిస్థితి అది జ్ఞానానికి విరుద్ధం అవుతుంది.
→ కాబట్టి కర్మలు జ్ఞానానికి పోషకాలుగా, జ్ఞానం కర్మలను ప్రభావితం చేసేలా
పరస్పరం ఉపోద్బలకంగా ఉండాలి అదే అర్థం.
"యత్ర యోగేశ్వర కృష్ణ:, యత్ర పార్థో ధనుర్ధర:

→ ఈ రెండు ప్రవాహాలు మూలంలో ఒకటే. ఒక్క చోటు నుంచే రెండు ప్రవాహాలు వచ్చాయి. ఆ మూలమే ఆత్మ చైతన్యము. ఆ చైతన్య శక్తి, ఆ చైతన్య శక్తి రూపంగా శ్రీహరి ఉన్నాడు. - ప్రతీక - ఈ[illegible].

→ ఆయన పాంచ జన్యం అనే శంఖమును ఊదినాడు. పాంచజన్య అనే ఒక మంత్రము ఉంది. ఇందు గురించి రక్షించబడే ఆయన పనిగా పెట్టుకున్నాడు

→ ధనంజయ:- దేవదత్తం. - దేవతలు ఆయనకి ఇచ్చారు.

→ symbolism - ఇతను చేయబడే యుద్ధం దేవతలందరి అనుగ్రహం పొందబడిన ధర్మ యుద్ధము.

→ యుద్ధము అర్జునుడు - దుర్యోధనుడు - ఇద్దరూ చేస్తారు. కానీ దుర్యోధనుడు రాగ-ద్వేషములు చే ప్రేరణ చే యుద్ధానికి దిగుతున్నాడు. అర్జునుడు ధర్మం కోసం యుద్ధానికి దిగుతున్నాడు. Eg:- Cargil war - vajpai & musharaf

→ అర్జునుడికి ధనుంజయుడు అని పేరు ఎందుకు వచ్చింది? ధనాన్ని సంపాదించువాడు కాబట్టి. ధనము - ఆత్మ ధనమును సంపాదించేవాడు అర్జునుడే యుద్ధ విద్యల్లో ఏమిటంటే He is the right candidate for this knowledge. శ్రీకృష్ణుడికి మిగతావాళ్ళందరూ దగ్గర వాళ్ళే. మిగతావాళ్ళ ఎవరికీ చెప్పలేదు. అర్జునికి మాత్రమే చెప్పాడు. what is the secret.

→ ఎందుకంటే అర్జునుడు - ఋజుత్వాత్ అర్జున: - ఆర్జనాత్ అర్జున:
ఋజు:- straight forward person - అర్జునుడంటే. ఠక్కు ఉండదు. ధర్మం దగ్గర ఎప్పుడు ఒక అంగుళం కూడా ఇటు, అటూ పోనీడు

→ ఒకసారి స్వర్గం కి వెళతారు. స్వర్గంలో party ఏర్పాటు చేస్తారు. ఇంద్రుడు party అయిన తరువాత Disperse అవుతారు. ఆయనకి ఒక Room ఇచ్చారు. ఆ Room కి వెళ్ళి పడుకుందాం అనుకున్నాడు సరిగ్గా Door knock sound వినబడుతుంది. తలుపు తీస్తే ఎదురుగా ఊర్వశి కనబడుతుంది I love you అంటుంది ఆవిడ. అంటే అమ్మా, అలా ఏం వద్దు తప్పు I am not interested in any such thing. పరస్త్రీ తల్లితో సమానం అంటాడు Please Excuse me అంటాడు. అప్సరసలకి అలాంటి బంధాలేమీ ఏం ఉండవు అంటే అదంతా నాకు తెలియదు. నువ్వు నాకు తల్లితో సమానం.

Assignment How అంటే, ఇంద్రుని యొక్క Priority మనసును రంజింప చేసావు గనుక నేను నిన్ను తల్లి స్థానముతో చూస్తున్నాను. - అందుకే శపిస్తుంది. శాపానికి సిద్ధపడతాడు కానీ ధర్మాన్ని వదిలిపెట్టడు.

FEBRUARY 20

M	T	W	T	F	S
•	•	•	•	1	2
4	5	6	7	8	9
11	12	13	14	15	16
18	19	20	21	22	23
25	26	27	28	•	

→ కం ఈ రథం లో జ్ఞానం, కర్మ ఈ రెండింటి యొక్క సమావేశము - అంటే పరస్పరము సహకారంగా ఉండాలి అని - అలా ఉన్నట్లు ఇతే ఆ రథము, లక్ష్యానికి, గమ్యానికి చేరుకుంటుంది. అలా లేకుంటె, ఈ రెండింటి సమావేశం లేకపోతే, ఇప్పుడు రథం ఎక్కడికి వెళుతుందో, దుఃఖము లోనికి, నరకం లోనికి అజ్ఞానం లోనికి వెళుతుంది ఆ నరకపు రథం. అది మానవ జన్మనే పొందినందుకు అది శ్రేయస్కరం కాదు.

→ కథలో భాగంగా, అర్జునుడు, శ్రీకృష్ణుడు శంఖములను ఊదారు. ఇక యుద్ధం final భీష్ముడు start చేసాడు. చక్కగా మెరిసిపోయే, ప్రకాశించే, మెరిసిపోతున్న శంఖములు.

15 వ శ్లోకము :

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః ।
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥

"శ్రీకృష్ణుడు (ఇంద్రియాధిపతియగు పరమాత్మ) పాంచజన్యమనే శంఖమును, ధనుంజయుడు (ధర్మరాజు యొక్క యజ్ఞము కొరకు గొప్ప ధనమును జయించిన అర్జునుడు) దేవదత్తమనే శంఖమును, తోడేలు పొట్ట వంటి పొట్టగల భీముడు పౌండ్రము అనే శంఖమును పూరించిరి. భీముడు భయమును గొలిపే యుద్ధమును చేయును."

→ శ్రీకృష్ణుడు: విష్ణువు యొక్క అవతారం, విష్ణువుకే హృషీకేశుడు అని పేరు విష్ణువు అధిభూతములను అంతా నిండి ఉన్నాడు. (మన చుట్టూ ఉండే జగత్తు) అంతే కాకుండా అధ్యాత్మమునందు కూడా విష్ణువే ఉన్నాడు. (దేహేంద్రియ మనస్సు ఘాతము) దేహము, ఇంద్రియములు - మనస్సు ఇది ఒక Assembly. ఈ Assembly నందు కూడా శ్రీహరియే ఉన్నాడు. ఎలా ఉన్నాడు?, ఎక్కడ ఉన్నాడు అంటే ఇంద్రియ శక్తుల రూపంగా ఉన్నాడు. అసలు ఒక శక్తి - ఆ ఒక్క శక్తి ఏమిటి? అంటే ఆత్మ చైతన్యము. చైతన్య శక్తి, ఆ శక్తి రెండు ప్రవాహాల క్రింద ప్రసరిస్తుంది ఈ దేహమంతా. ఒక ప్రవాహము ప్రాణము. రెండవ ప్రవాహము విజ్ఞానము.

→ ప్రాణము అంటే కాళ్ళు నడుస్తున్నాయి, చేతులు ఇచ్చి పుచ్చుకుంటున్నాయి, నోరు మాట్లాడుతుంది - అది ప్రాణము. ఇక విజ్ఞానము. కను చూస్తుంది, చూడటం అంటే తెలుసుకుని ఉండు, చెవి వింటుంది నాలుక ఆస్వాదిస్తుంది. - ఇదే విజ్ఞానము.

Priority Assignment

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

08:00 → అలాంటి సందర్భమే ఇంకేదో ఉంటుంది.. ఉత్తర - అభిమన్యుడు - విరాట,
అర్జునుడు - As a student only. I looked at him
09:00 → శివుడితో యుద్ధం చేశాడు, శివుడికి తెలిసినా continue చేశాడు. యుద్ధము
లో దిగినాక శివుడైనా ఎవరైనా యుద్ధం యుద్ధమే - అంటే భయం లేనిది
10:00 జరుగదు..
→ కామునా లేదు, భయం లేదు. Clean person - బుజత్వాలత అర్జున:
11:00
→ అర్జునతే అర్జున: - ఎన్ని సద్గుణాలున్నాయో అన్ని సంపాదించుకున్నాడు.
12:00 పాశుపతాస్త్రాన్ని సంపాదించుకున్నాడు యుద్ధం కోసం, శ్రీకృష్ణునితో స్నేహం
చేసి, ధర్మంగా బతికే కొంతకు, సుభద్రని రాయబారానికి కూడా మనస్ఫూర్తిగా
Lunch ఒప్పుకున్నాడు - అన్ని qualifications సంపాదించుకున్నాడు, పవిత్రమైన జీవితం
గడిపాడు. సద్గుణాలన్నింటినీ సంపాదించుకున్నాడు.
13:00 → అర్జునుడికి, కర్ణుడికి అదే తేడా - కర్ణుడు He may be, శౌర్యం లోను,
పరాక్రమం లోను అర్జునుడితో సమానమైనవాడు కావచ్చు లేదా ఒక లవ ఎక్కువ
14:00 చదివిన వాడు కావచ్చు, కానీ ధర్మానికి నిబద్ధత గా ఉండటంలో అర్జునుని ముందు
తక్కువే. దానాలెన్నో చేసాడు. that is a different thing. కానీ ధర్మం
15:00 దగ్గరికి వచ్చేసరికి అర్జునుడే ముందున్నాడు. అందుకనే శ్రీకృష్ణుడు choose
చేసి మరీ అర్జునున్ని, ఉపదేశం చేసినాడు. అటువంటి వ్యక్తి ఉన్నవాడు.
16:00 అది ధనం జయ: అంటే అర్జున, ధనం జయ: అంటే
→ Eg:- Bilgates - Not because he has wealth. ధనం ఉన్నవాడు
17:00 ధనవంతుడు కాదు. ఇతరులలాగా పంచుకొని ఆనందించేవాడు ధనవంతుడు
సంస్కృతం లో ధని - whith whome a lot money is there
18:00 ధనవాన్ - who knows how to use his money for his own benifit
& benifit of other. ధని, ధనవాన్.
Eve. → లోభి ధని కావచ్చు, కానీ ధనవంతుడు కాలేడు.. ఒకని దగ్గర కొంత
ధనం ఉండి ఉన్నను ధని కాకపోవచ్చు, కానీ ధనవంతుడు కావచ్చు
Eg:- a person with Bread & a dog
→ అర్జునుడు అలాంటి ధనవంతుడు. Billgates కూడా అలాంటివాడే
he is willing to share his riches with
others. ఏదో ఒక foundation ఒకటి పెట్టి దాన, ధర్మాలు
చేస్తాడు. చాలామంది సంపాదిస్తున్నారు. కానీ దాన ధర్మాలు
చేసేవారు కొంతమంది

17 Sunday

Priority | Assignment

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

→ పౌండ్రం దధ్మౌ మహా శంఖం భీమ కర్మా వృకోదరః. ఇక భీముడు.
భీముడు ఆయన పేరు. భీమ కర్మా అనేది ఆయన విశేషణం. ఆయన
భయమును కలిగించే పనులను చేసినాడు. హిడింబాసురుడు, బకాసురుడు
Eg:- వాళ్ళని చంపాడు.

→ భీమ కర్మ, ఇతరులు దేని విషయంలో భయపడతారో అలాంటి పనులన్నీ
చేసుకొచ్చినవాడు చక్కగా. అందుచేత ఆయనకి భీమ కర్మ అనే పేరు

వృకోదర:

→ వక్షస్థలము విశాలంగాను, ఉదరము సన్నగాను ఉండాలి. అది ఆరోగ్యానికి
తరువాత బలానికి చిహ్నం. దానికే సింహాన్ని దృష్టాంతంగా చెప్తారు.
సింహోదరస్య:, తోడేలు కూడా similar, భీముడు కూడా అలాగే ఉంటాడు

→ ఇంకో రకం - తోడేలుకి జంతువు చిన్నదైనా ఎంత పెద్దదైనా ఆరగించి
కూడా ఇంకా ఉండాలి అంటారు. భీముడు కూడా జఠరాగ్ని చాలా గట్టిది కలవాడు
ఆ కారణంగా కూడా వృకోదరః అని అంటారు.

16వ శ్లోకం :-

అనంత విజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః ।
నకుల సహదేవశ్చ సుఘోష మణిపుష్పకౌ ॥

"కుంతీ పుత్రుడగు ధర్మరాజు అనంత విజయము అనే శంఖమును
పూరించెను. ఆయన యుద్ధమునందు స్థిరముగా నిలుచును. నకుల సహదేవులు
క్రమంగా సుఘోష మణిపుష్పకములనే శంఖములను పూరించిరి"

→ రాజా యుధిష్ఠిరః - ధర్మరాజుగారు. - యుద్ధంలో స్థిరంగా ఉంటాడు
యుద్ధం జోలికి పోడు. , పెడితే మాత్రం గట్టిగా నిలబడతాడు.
Eg:- వాజపేయి :- elections comment

→ యుధిష్ఠిరః - కొన్ని విషయాల మీద శత్రుత్వము లేదు. శత్రుభావన లేకుండా
యుద్ధం చేయటం గొప్ప విషయం. - philosopher - observed this
Eg:- Abraham linkan, Mahatma gandhi, & Vajpai

• కుంతీ పుత్ర:- కుంతీ దేవి, ఆవిడ చాలా "వైరాగ్య సంపన్నురాలు" మహా భక్తురాలు, ఆవిడకి యథార్థమైన కొడుకు. ఆవిడ గొప్ప లక్షణాలు వానికి పుట్టుకున్నవాడు.

08:00

09:00

→ ధర్మరాజు గారు 'అనంత విజయము' అనే శంఖమును పూరించినాడు. ఆ పేరులోనే ఉంది ఆయన విజయాన్ని సాధించి తీరుతాడు అని. ఆయన విజయాన్ని నీవు ఆపలేవు.

10:00

→ నకులుడు - సుఘోషము, సహదేవుడు మణిపుష్పకము.

11:00

12:00

5వ పాఠము
అర్జున విషాద యోగము

17 & 18వ శ్లోకం :-

Lunch

"కాశ్యశ్చ పరమేష్వాస శ్శిఖండీ చ మహారథః ।
13:00
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః ॥ 17 ॥
ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే ।
14:00
సౌభద్రశ్చ మహాబాహు శ్శంఖాన్ దధ్ముః పృథక్పృథక్ ॥ 18 ॥

15:00
"ఓ ధృతరాష్ట్ర మహారాజా! గొప్ప ధనస్సు గల కాశీరాజు, మహారథుడగు శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుడు, పరాజయము లేని సాత్యకి, ద్రుపదుడు,
16:00
ద్రౌపది పుత్రులు, (ఉపపాండవులు). గొప్ప భుజములు గల సుభద్ర పుత్రుడగు అభిమన్యుడు, అందరూ (అన్ని వైపుల నుండి) వేర్వేరుగా శంఖములను పూరించిరి"
17:00
19వ శ్లోకం :-

18:00
స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ ।
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్ ॥ 19 ॥

Eve.
"సంకులమైన (సర్వము కలిసిపోయిన) ఆ ధ్వని ఆకాశమును, భూమిని కూడా ప్రతిధ్వనించునట్లు చేస్తూ, ధృతరాష్ట్రుని పుత్రుల గుండెలు అవియునట్లు చేసెను."

Priority Assignment

స: ఘోషః :- ఆ శబ్దము - తుములః - శబ్దాలని విడివిడిగా గుర్తుపట్టలేనపుడు -
వ్యనునాదయన్ - ప్రతిధ్వనిస్తుంది = అనునాదము - ప్రతిధ్వని - వేర్వేరుగా వచ్చేది
నక్కి ఉండనీకుండా వస్తుంది - నభశ్చ, పృథివీం చైవ -
ఆకాశం నుంచి భూమి మీద నుండి - ఆకాశము - ఆకాశాలు నిండిపోయాయి. 8

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

Wk. 08, తరువాత ఎప్పుడైతే ఇంత శబ్దము పాండవుల సైన్యం
నుండి వచ్చిందో "ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్" - ధృతరాష్ట్ర
కుమారుల హృదయములను పగలగొట్టెను. - వాళ్ళు చాలా భయపడిపోయారు

* → వర్షాకాలం లో అర్ధరాత్రి వర్షం పడినపుడు పిడుగుల శబ్దం వస్తే చిన్న
* పిల్లలు భయపడతారు, భయపడే స్వభావం ఉంటే పెద్దవాళ్ళు కూడా భయప
-డతారు. ఆ భయము తప్పులేదు దాంట్లో. పెద్ద శబ్దం వస్తే భయం
వేస్తుంది. మనం ఉలిక్కి పడతాం. అలాగే మనం చీకట్లో వెళితే తాడే
పాము లాగా కనిపిస్తుంది. ఒక్కసారిగా భయం వేస్తుంది దాన్ని భయము
అని అంటాం మనం. నిజానికి అది భయం కాదు. దాన్ని Intelligence
అని అనాలి. ఎందుకంటే Body కి అపాయం కలుగుతుందేమో అనే ఒక
సెన్స్ కలిగి ఆ కారణంగా శరీరం React అవుతుంది దాన్ని Fright Run అని
అంటారు. - Survival Instinct, బ్రతికి ఉండాలి అనే ప్రయత్నంలో
భాగంగా శరీరం, It wants to protect itself. ఒక Bomb పడితే
వెంటనే వేగంగా కూర్చొని నేల మీద పడితే రక్షించబడతారు. అలాగే పెద్ద
కొండ కొమ్ము మీదికి వెళితే, అప్పుడు భయం వేస్తుంది. దాన్ని భయం
అనాలి. Intelligence అని అనాలి - అది Intelligence. కాబట్టి
Physical fright, body యొక్క survival instinct వల్ల వచ్చే
reaction ఏది ఉందో అది భయం కాదు, Natural, instinctive.
ఊర్కొన ఉలిక్కి పడితే మనం వెటకారం చేస్తాం అలా చేయకూడదు.
→ ఇంకొకటి - ఎవరో అంటారు నీకు 42వ ఏట గండం ఒకటి ఉంది.
ఆ గండం నువ్వు గట్టెక్కితే నీ ప్రాణం పోతుంది, వీరు 40వ ఏట నుండి
ఆ 2 ఏళ్ళు భయంతో గడుపుతారు. దీనికి మనవాళ్ళు Intelligence అని
పేరు పెట్టారు. It is psychological degradation, fear
చాలా హానికరమైనది

* → భయం ఎందుకొస్తుందంటే అధర్మాన్ని బట్టి భయం వస్తుంది
* "ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్"
→ ఇంత ధ్వని వచ్చినపుడు పాండవులు భయపడ్డారు అనే మాట లేదు.
కౌరవులు భయపడ్డారు. అదే ఉంది. ఎందుకని అంటారు?

Assignment | Priority

→ పాండవులకి తెలుసు వాళ్ళ హృదయాల్లో స్పష్టమైన
అవగాహన ఉంది మనం ధర్మం పక్షాన ఉన్నాము, ధర్మం
మన పక్షాన ఉంది ఈశ్వరుడు మన పక్షాన ఉన్నాడు, శ్రీకృష్ణుడు
therefore there is no occasion for fear, they are clear

FEBRUARY 2019						
M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	•	•	•

• International Mother Language Day (UNESCO)

→ Where as. కౌరవులు యుద్ధానికి సిద్ధపడ్డారే గాని మన పక్షాన ధర్మం ఉంది అనే నమ్మిక ఆ రకమైన Inner assurance ఎవరికీ లేదు. ద్రోణాచార్యునికి, భీష్మునికి ఎవరికీ లేరు.

→ వాళ్ళు ఆ "ఇది మనం చేస్తున్నది పొరపాటు" అనే ఆ instinct, ఆ conscience ని అణిచారు. దాని పర్యవసానమే, ఆ అంతర్యామికి పైకి రాకుండా వాళ్ళను కేవలం అహంకారానికి, ద్వేషానికి importance ఇచ్చి యుద్ధం చేయటానికి వచ్చారు. అధర్మం చేస్తున్నాము అని వాళ్ళ మనసులో వాళ్ళకే తెలుసు అందుచే అందుకే వాళ్ళకి చాలా భయపడిపోయారు. కాబట్టి

→ ధర్మం వలన భయానికి అవకాశం లేదు. అధర్మంలో ఎప్పటికి భయమే ఉంటుంది. భయము తప్ప మరేమి ఉండదు. సం ఇదే అంతర్యామి చెప్పేది.

* → ఎవరైతే కౌరవులు అధర్మాన్ని పాటిస్తున్నారో వాళ్ళు మాత్రమే భయపడ్డారు. *

20/2 శ్లోకము :-

" అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।
ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః ॥
హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే ।

"ఓ మహారాజా, తరువాత హనుమంతుని ధ్వజమునందు గల పాండుపుత్రుడగు అర్జునుడు యుద్ధమునకు సన్నద్ధులై ధృతరాష్ట్ర పుత్రులను చూచెను. బాణముల ప్రయోగము ఆరంభము కాబోవుచున్నది. అప్పుడాయన ధనస్సు పైకెత్తి సర్వాంతర్యామి యగు శ్రీకృష్ణునితో ఉద్దేశించి ఈ మాట పలికెను"

→ మహీపతే - మహారాజా.
కపిధ్వజః - అర్జునుడు. - Army unit's insignia.
హనుమంతుడు - శ్రీకృష్ణుడు కథ. - పిశాచ భాష్యము.

Priority

Assignment

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30